3

విషయము నెం. 68 :

రి.క.నెం.406/79/డి1.

విషయము :- కేటాయింపులు- నగరాభివృద్ధి సంస్థ - ఆంధ్ర యూనివర్సిటీ సిబ్బంధి - సహకార గృహ నిర్మాణ సంఘమునకు స్థలముల కేటాయింపు గురించి.

---

ఆంధ్రా యూనివర్సిటీ సిబ్బంధి సహకార గృహ నిర్మాణ సంఘము, విశాఖపట్నం వారు 70 హెచ్.ఐ.జి, 77 ఎం.ఐ.జి. మరియు 57 ఎల్.ఐ.జి. స్థలములను మువ్వల-వానిపాలెంలో కేటాయించుట కొరకై 1979వ సంవత్సరములో ధరావతు చెల్లించి యున్నారు. నగరాభివృద్ధి సంస్థ వారు కేటాయింపుల సంఘము వారి తీర్మానము నెం.119, తే/17-11-1979లో 79 ఎం.ఐ.జి. మరియు 57 ఎల్.ఐ.జి. స్థలములు మువ్వలవానిపాలెం కోలనీలో కేటాయించుటకు మరియు 70 హెచ్.ఐ.జి. స్థలములను రిట్ పిటీషను/రిట్ అప్పీలులో ఉన్న స్థలములను నగరాభివృద్ధి సంస్థ తీసుకొనిన తరువాత వారికి కేటాయించుటకు తీర్మానము చేయబడినది. ఆ ప్రకారము 79 ఎం.ఐ.జి. మరియు 57 ఎల్.ఐ.జి. స్థలములను 1980వ సంవత్సరములో ఈ సంఘమునకు కేటాయించడమైనది. సదరు సొసైటీకి ఈ ఆఫీసు ఉత్తరవర్తనము తే/18-09-1980దీ ద్వారా కోర్టులో ఉన్న స్టే తొలగించిన తరువాత హెచ్.ఐ.జి. స్థలములను మువ్వలవాని పాలెంలో కేటాయించుటకు అంగీకరించడమైనదని తెలియచేయడమైనది. వారి ఉత్తర్వులు వచ్చిన తరువాత 1984వ సంవత్సరములో 45 హెచ్.ఐ.జి. స్థలములను మరియు 1 ఎం.ఐ.జి. స్థలమును మువ్వలవానిపాలెంకోలనీలో అర్హత కలిగిన సభ్యులకు కేటాయించడమైనది. మిగిలిన సభ్యులకు స్థలములు, యిళ్లు మొదలగునవి కలిగివున్న కారణముచేత వారు కేటాయింపునకు అర్హులు కాలేదు.

పై సొసైటీ వారు వారి సొసైటీలో వేచియుండు 24 మంది అర్హులైన వారికి నగరాభివృద్ధి సంస్థ అంతకుముందు అంగీకరించిన ప్రకారము కేటాయించవలసినదిగా కోరుచూ కేసు ఓ.యస్.నెం.859/84 ద్వారా కేసు వేసి యున్నారు. ఆ కేసు యింకను కోర్టులో పెండింగులోనే యున్నది. అది అటులుండగా నగరాభివృద్ధి సంస్థ వారు సదరు సొసైటీకి ఈ ఆఫీసు కార్యావర్తనములు తే/20-09-1986దీలో వారు కోరిన ప్రకారం వేపగుంట, మాధవధార ఏరియాలో స్థలములు కేటాయింపునకు ప్రకటించిన తరువాత అర్హులైన వారి అప్పటి నిబంధనల ప్రకారము కేటాయించుటకై ఆమోదము తెలిపియున్నారు. వేలముకు వేసిన 22 హెచ్.ఐ.జి. స్థలములను సొసైటీ వారి విషయము పరిశీలించి తేలి నంతవరకు కోర్టు వారు ఆక్షను చేయుటపై స్టే యిచ్చి యున్నారు. దాని కారణముగా 22 హెచ్.ఐ.జి. స్థలములు వేలాము కాలేదు.

/యింకావుంది.

సదరు సొసైటి కార్యదర్శి 1979వ సంవత్సరములో వేసియుండు వారి పట్టికలో 30 మంది సభ్యులను చూపిరి. ప్రస్తుతము 33 మంది వేసియుండు సభ్యులను చూపుచున్నారు. సదరు సొసైటి కార్యదర్శి ముషాల వానిపాలెంలో ఉన్నటువంటి హెచ్.ఐ.జి.స్థలములను 1984వ సంవత్సరములో కేటాయించిన రేటు ప్రకారము కేటాయించవలసినదిగా కోరియున్నారు. అటుల చేసినచో సొసైటి వారు కేసును ఉప సంహరించుకొనుటకు అమోదము తెలిపినారు. ప్రస్తుతము నగరాభివృద్ధి సంస్థ వారు పాత లేఔట్ అప్లికేషనులకు ప్రస్తుతము బజారులో ఉన్న ధరప్రకారం కేటాయించుచున్నారు, లేదా వేలములో పెట్టుచున్నారు. ప్రస్తుతము పాత రేటులకు కేటాయింపులు ఎవరికి కూడా చేయుట లేదు.

పై కారణములచే సదరు విషయములో ఒక నిర్ణయము తీసుకొనుటకు ఈ విషయమును కేటాయింపులు/నగరాభివృద్ధి సంస్థ సర్వసభ్య సమావేశము ముందుంచడమైనది.

68

68. ఈ అంశముపై కోర్టు ఆదేశములు వచ్చు వరకు వేచియుండవలసినదిగా తీర్మానించడమైనది.

(signature)

అధ్యక్షులు.